
**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారుడు



# మీ కాగడా వెలుగుచుండగానే పూర్తి చేయుము

ప్రాచీన గ్రీసులో, పరుగెత్తువారు లాంపాడెడ్రోమియా అని పిలవబడిన ముందుకు పోయే పందెములో పోటీపడేవారు.[1] పందెములో, పరుగెత్తువారు వారి చేతిలో కాగడాను పట్టుకొనేవారు మరియు జట్టులో చివరి సభ్యుడు చివరి గీత దాటేంతవరకు తదుపరి పరుగెత్తువానికి దానిని అందచేస్తారు.

వేగంగా పరుగెత్తిన జట్టుకు బహుమతి అందచేయబడదు — దాని కాగడా వెలుగుతుండగా చివరి గీత దాటిన మొదటి జట్టుకు అది అందచేయబడుతుంది.

ఇక్కడ లోతైన పాఠమున్నది, ఒకటి ప్రాచీన మరియు అధునిక ప్రవక్తలచేత బోధింపబడినది: పందెము ప్రారంభించుట ముఖ్యమైనది కాగా, మన కాగడా ఇంకా వెలుగుచుండగా మనము పూర్తి చేయుట ఇంకా ఎక్కువ ముఖ్యమైనది.

## సొలొమోను బలమైనవానిగా ప్రారంభించాడు

బలముగా ప్రారంభించిన ఒకరికి మాదిరిగా గొప్ప రాజైన సొలొమోను ఉన్నాడు. అతడు యౌవనునిగా ఉన్నప్పుడు, అతడు "తన తండ్రియైన దావీదు నియమించిన కట్టడలను అనుసరించుచు యెహోవాయందు ప్రేమయుంచెను" (1రాజులు 3:5). దేవుడు అతడిని బట్టి సంతోషించెను మరియు "నేను నీకు దేని నిచ్చుట నీకిష్టమో దాని నడుగుము" (1 రాజులు 3:5) అడిగాడు.

ఐశ్వర్యములు లేక దీర్ఘాయుష్షును అడుగుటకు బదులుగా, సొలొమోను "నేను మంచి చెడ్డలు వివేచించి నీ జనులకు న్యాయము తీర్చునట్లు, నాకు వివేకముగల హృదయము దయ చేయుము" (1 రాజులు 3:9) అని అడిగాడు.

ఇది ప్రభువుకు చాలా సంతోషము కలిగించింది కనుక ఆయన సొలొమోనును వివేకముతోనే కాకుండా లెక్కకు మించి ఐశ్వర్యము మరియు దీర్ఘాయుష్షుతో దీవించాడు.

సొలొమోను చాలా వివేకముగల వాడు మరియు అనేక గొప్ప విషయాలు చేసినప్పటికిని, అతడు బలముగా పూర్తి చేయలేదు. విచారకరంగా, తరువాత అతని జీవితములో, "సొలొమోను యెహోవా దృష్టికి చెడు నడత నడిచి, యథార్థ హృదయముతో యెహోవాను అనుసరింపలేదు" (1 రాజులు 11:6).

## మన స్వంత పందెమును పూర్తి చేయుట

ఎన్నిసార్లు మనము ఏదైనా ప్రారంభించి మరియు పూర్తి చేయకుండా ఉన్నాము? పత్యములు? వ్యాయామ కార్యక్రమాలు? ప్రతీరోజు లేఖనాలు చదువుటకు

ఒడంబడికలు? యేసు క్రీస్తు యొక్క మంచి శిష్యులుగా ఉండుటకు నిర్ణయాలు?

అక్టోబరుకు, మన ఒడంబడిక యొక్క మంట చల్లని బూడిదకంటె కాస్త ఎక్కువగా ఉండుట కనుగొనుటకు మాత్రమే ఎన్నిసార్లు మనము జనవరిలో తీర్మానములు చేసి, బలమైన తీర్మానముతో వాటిని కొన్నిరోజులు, కొన్ని వారములు, లేక కొన్ని నెలలు మాత్రమే కొనసాగించలేదు?

ఒకరోజు నేను అది చింపివేసిన కాగితపు ముక్క ప్రక్కన పడుకొనియున్న శునకము యొక్క సరదా చిత్రమును చూసాను. అది ఇలా చదవబడింది, "శునకము–విధేయత శిక్షణా పత్రము."

కొన్నిసార్లు మనము దానివలె ఉన్నాము.

మనము మంచి అభిప్రాయములను కలిగియుంటాము; మనము బలముగా ప్రారంభిస్తాము; మనకై మనం శ్రేష్టమైన వారిగా ఉండాలని మనము కోరతాము. కాని చివరకు మన తీర్మానములను మనము చింపివేసి, విసరివేయుటకు విడచిపెడతాము మరియు మరచిపోతాము.

తొట్రిల్లుట, విఫలమగుట, మరియు కొన్నిసార్లు పందెమునుండి బయటకు వచ్చుటకు కోరుట మానవ స్వభావము. కాని యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా, మనము పందెము ప్రారంభించుటకు మాత్రమే ఒడంబడిక చేసుకొనిలేము కాని దానిని పూర్తి చేయుటకు కూడ— మరియు మన కాగడా ప్రకాశవంతంగా మండుచుండగానే పూర్తి చేయాలి. రక్షకుడు తన శిష్యులకు వాగ్దానమిచ్చారు, "అంతము వరకు సహించువాడెవడో వాడే రక్షింపబడును" (మత్తయి 24:13).

మన కాలములో రక్షకుడు వాగ్దానమిచ్చిన దానిని నన్ను వివరించి చెప్పనియ్యుము: మనము ఆయన ఆజ్ఞలు పాటించి మన కాగడా వెలుగుతుండగా ముగించిన యెడల, మనము నిత్య జీవమును కలిగియుంటాము, అది దేవుని యొక్క వరములన్నిటిలో మిక్కిలి గొప్పది (సి మరియు ని 14:7; 2 నీఫై 31:20 చూడుము).

## ఎన్నడూ ఆరిపోని వెలుగు

కొన్నిసార్లు, తడిబడి, విఫలమై, లేక వదిలివేసిన తరువాత, మనము నిరాశ చెందుతాము మరియు మన వెలుగు ఆరిపోయిందని మరియు మనము పందెము ఓడిపోయామని భావిస్తాము. కాని క్రీస్తు యొక్క వెలుగు ఎన్నడూ ఆరిపోదని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. మన హృదయాలను ఆయనకు వంచిన యెడల మాత్రమే అది చీకటి రాత్రిలో ప్రకాశించును మరియు మన హృదయాలను తిరిగి వెలిగించును (1రాజులు 8:58 చూడుము).

మనము ఎంత తరచుగా లేక ఎంత దూరము పడిపోయినప్పటికిని, క్రీస్తు యొక్క వెలుగు ఎప్పటికీ ప్రకాశించును. మరియు లోతైన రాత్రియందు కూడ, మనము ఆయన వైపు అడుగువేసిన యెడల, ఆయన వెలుగు నీడలను దహించివేస్తుంది మరియు మన ఆత్మలను తిరిగి వెలిగింప చేస్తుంది.

ఈ శిష్యత్వము యొక్క పందెము ఒక పరుగు పందెము కాదు; అది ఒక పందెము. మనము ఎంత వేగముగా వెళ్లేమన్నది ప్రత్యేకతను కలిగియుంటుంది. వాస్తవానికి, మనము పందెము ఓడిపోగల ఏకైక విధానము చివరిగా అంగీకరించుట లేక వదిలివేయుట.

పైకి లేచుటకు మరియు మన రక్షకునివైపు కదలుట మనము కొనసాగినంత వరకు, మన కాగడాలు ప్రకాశవంతంగా మండుటతో మనము పందెమును గెలుస్తాము.

కాగడా మన గూర్చినది కాదు లేక మనము చేసేదాని గూర్చి కాదు.

అది లోక రక్షకుని గూర్చినది.

అది ఎప్పటికీ మసకబారని వెలుగు. అది చీకటిని మింగివేసి, మన గాయములను స్వస్థపరచును, మరియు మిక్కిలి లోతైన విచారము మధ్య మరియు అగాధమైన చీకటిలో కూడ ప్రకాశించును.

అది జ్ఞానమును మించిన వెలుగు.

మనము ప్రారంభించిన బాటను మనలో ప్రతిఒక్కరు పూర్తి చేసెదముగాక. మన రక్షకుడు మరియు విమోచకుడైన యేసు క్రీస్తు యొక్క సహాయముతో, మనము సంతోషముగా, మన కాగడాలు వెలుగుచుండగా పూర్తి చేసెదము.

### వివరణ

1. *Harpers Dictionary of Classical Antiquities* (1898), "Lampadedromia," www.perseus.tufts.edu/hopper. Pausanias describes a different torch race in which torchbearers, possibly one from each tribe, did not hand off their torch. But as in the lampadedromia, the winner was the first to reach the race's end with his torch still lit.

**ఈ సందేశమునుండి బోధన**

మీరు బోధించువారు వారి జీవితము యొక్క "పందెములలో" ఎక్కడున్నారో శ్రద్ధతో ఆలోచించమని ప్రోత్సహించుటకు ఆలోచించుము. వారి కాగడాలు ప్రకాశవంతంగా మండుచున్నవా? క్రీస్తు యొక్క వెలుగు "చీకటిని మింగివేయు వెలుగు, మన గాయములను స్వస్థపరచును, మరియు మిక్కిలి లోతైన విచారము మధ్య మరియు అగాధమైన చీకటిలో కూడ ప్రకాశించును" అను వ్యాఖ్యానమును మీరు చదవగలరు. తరువాత మీరు బోధించువారితో క్రీస్తు యొక్క వెలుగు గతములో వారి జీవితాలను ఎలా ప్రభావితం చేసింది మరియు ఇప్పుడు వారి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తుందో చర్చించుటకు ఆలోచించుము.

## యువత

# మీ కాగడాకు ఇంధనమివ్వుము: 30 రోజుల ప్రయత్నము

తీరికలేని జీవితాలు గల సంఘ యువతకు, స్థిరమైన దినచర్యలో ప్రత్యేకంగా ఆత్మీయమైన విషయాలతో, చిక్కుకొనుట సులభమైనది. మనము మన లేఖనాలను చదువుతాము, ప్రార్థన చేస్తాము, మరియు దాదాపు ప్రతీరోజు ఒకేరీతిగా ఆరాధిస్తాము మరియు తరువాత ఆత్మీయంగా ఆకస్మికంగా పడిపోయినట్లుగా మనము ఎందుకు కనబడుచున్నామో ఆశ్చర్యపడవచ్చు.

మీ ఆత్మీయ కాగడా ప్రకాశవంతంగా మండుచూ ఉండుటకు శ్రేష్టమైన విధానాలలో ఒకటి మీరు అర్ధవంతమైన ఆత్మీయ అనుభవాలు కలిగియున్నట్లు నిశ్చయపరచుట. కాని చేయుట కంటె చెప్పుట సులభమైనది, కనుక ఆత్మీయంగా అభివృద్ధి చెందుటకు మీరు కొనసాగుటకు సహాయపడుటకు, ఇక్కడ ఒక సూచన ఉన్నది: మీరు ఇది వరకు ఎన్నడూ చేయని (ఎప్పుడూ చేయని) సువార్త సంబంధిత ప్రోత్సాహకార్యక్రమమును గూర్చి ఆలోచించుము మరియు నెలకు ప్రతీరోజు దానిని చేయుటకు ఒడంబడిక చేయుము. చిన్న మార్పులు శాశ్వతమైనవిగా మార్చుట సులభమైనదిగా ఉండుటను మీరు కనుగొంటారు కనుక చిన్నగా మీరు ప్రారంభించగలరు. మన ఆత్మీయ సౌకర్యమైన క్షేత్రమునుండి మనల్ని బయటకు తీసుకొను విషయాలను చేయుట మన వంతుగా ఎక్కువ విశ్వాసము మరియు ప్రయత్నము అవసరమగును, కాని మనము వాటిని చేసినప్పుడు, మనము పరిశుద్ధాత్మను మనతో ఉండుటకు ఆహ్వానిస్తున్నాము, మరియు పరలోక తండ్రి యందు గొప్ప విశ్వాసమును మరియు ఆయన వద్దకు దగ్గరగుటకు కోరికను మనము చూపుచున్నాము. మీరు ప్రారంభించుటకు కొన్ని ఉపాయములు ఇక్కడున్నాయి:

- మీ ఉదయకాల మరియు రాత్రి కాల ప్రార్థనలను చేయుటకు ఒక లక్ష్యమునుంచుము. బిగ్గరగా ప్రార్థించుటకు ప్రయత్నించుము.
- 15 నిముషాలు ముందుగా లేచి పాఠశాలకు ముందు మీ లేఖనాలను చదువుము.
- గత సర్వసభ్య సమావేశ ప్రసంగాలను చదువుము.
- సామాజిక మీడియాలో మోర్మన్ గ్రంథము నుండి లేఖనాలను పోస్టు చేయుము.
- మీ క్రమమైన సంగీతమునకు బదులుగా సంఘ కీర్తనలు లేక సంగీతమును వినుము.

## పిల్లలు

# మీ కాగడాను ప్రకాశవంతంగా చేయుము

చాలా కాలం క్రితం గ్రీసులో, ఒక పందెమున్నది దానిలో పరుగెత్తువారు వెలుగుచున్న కాగడాలను పట్టుకొంటారు. మండుచున్న కాగడాతో పందెము మొత్తము పరుగెత్తువారు గెలుపుదారులు. జీవితము ఆ పందెము వలె ఉన్నదని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ చెప్పుచున్నారు. మనము పట్టుకొను కాగడా క్రీస్తు యొక్క వెలుగు. మనము యేసు క్రీస్తు వలె అగుటకు ప్రయత్నించినప్పుడు, మన కాగడాలను మరింత ప్రకాశవంతంగా మండింపచేస్తాము.

యేసు వలె ఉండుటకు మరియు మీ కాగడా ప్రకాశవంతంగా చేయుటకు మీరు చేయగల విషయాలేవి? దిగువ జాబితానుండి ఎంపిక చేయుము:

ఒంటరిగా కనబడు ఒకరిని పలుకరించుము లేక
చిరునవ్వు నవ్వుము
ఎవరైనా ఒకరి పట్ల కోపముతో ఉండుట
మీ శరీరమును శ్రద్ధ తీసుకొనుట
మీ సహోదరుడు లేక సహోదరిని ఎగతాళి చేయుట
ప్రవక్తకు లోబడుట
మీరు ఒక తప్పును చేసినప్పుడు విడిచిపెట్టుట
ఎవరైనా ఒకరికి సహాయపడుట

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, October* యొక్క అనువాదము. Telugu. 12590 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసుక్రీస్తు యొక్క దైవిక లక్షణాలు—దాతృత్వము మరియు ప్రేమతో నింపబడెను

*ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. రక్షకుని యొక్క జీవితము మరియు పాత్రలను గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, చూడుము reliefsociety.lds.org.*

*రక్షకుని యొక్క దైవిక లక్షణాలను వివరించు దర్శించు బోధించు సందేశముల పరంపర యొక్క భాగమిది.*

లేఖనాలకు మార్గదర్శి దాతృత్వమును "ప్రేమ యొక్క మహోన్నతమైన, ఘనమైన, బలమైన రూపము" గా వర్ణించును ("దాతృత్వము"). అది యేసు క్రీస్తు యొక్క పరిపూర్ణమైన ప్రేమ. యేసు క్రీస్తును గూర్చి మనము నేర్చుకొని ఆయన వలె అగుటకు ప్రయాసపడినప్పుడు, మన జీవితాలలో ఆయన శుద్ధమైన ప్రేమను అనుభూతిచెందుట ప్రారంభిస్తాము మరియు ఆయన చేసినట్లుగా ఇతరులకు సేవ చేస్తాము. "దాతృత్వము అనగా మనల్ని తగ్గించిన వారి పట్ల ఓపికను కలిగియుండుట," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చెప్పారు. "సులభంగా కోపగించు ప్రేరణను ఎదిరించుట. అది బలహీనతలను మరియు లోపాలను అంగీకరించుట. జనులను నిజముగా వారున్నట్లుగా అంగీకరించుట. కాలము గుండా మసకబారని భౌతిక రూపాలను దాటి లక్షణాలను చూచుట. ఇతరులను వర్గీకరించు ప్రేరణను ఎదురించుట."[1]

మోర్మన్ గ్రంథములో, మనము ఈ గొప్ప సత్యమును నేర్చుకుంటాము "ఆయన కుమారుడైన యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులైన వారందరిపైన ఆయన ఉంచిన ఈ ప్రేమతో మీరు నింపబడవలెనని, (మనము) దేవుని యొక్క కుమారులు (మరియు కుమార్తెలు) కావలెనని, ఆయన ఉన్నట్లే మనము ఆయనను చూచెదము; కావున ఆయన ప్రత్యక్షమగునప్పుడు మనము ఆయన వలె ఉండునట్లు మనము ఈ నిరీక్షణను కలిగియుండునట్లు, ఆయన శుద్ధముగా ఉన్నట్లు మనము శుద్ధము చేయబడునట్లు హృదయము యొక్క సమస్త శక్తితో తండ్రికి ప్రార్థన చేయుడి" (మొరోనై 7:48).

### *అదనపు లేఖనాలు*

యోహాను 13:34–35;
1 కొరింథీయులకు 13:1–13; 1 నీఫై 11:21–23; ఈథర్ 12:33–34

### *మన చరిత్ర నుండి*

"ఇటీవల విధవరాలైన ఒక సహోదరి తనతోపాటు దుఃఖించి మరియు తనను ఓదార్చిన దర్శించు బోధకులకు కృతజ్ఞత కలిగియున్నది. ఆమె వ్రాసింది: 'నేను ఎవరినైనా సమీపించాల్సిన తీరని అవసరతను కలిగియున్నాను; ఎవరైనా నన్ను వినేవారు . . . మరియు వారు విన్నారు. వారు నన్ను ఓదార్చారు. వారు నాతోపాటు ఏడ్చారు. మరియు వారు నన్ను హత్తుకొన్నారు . . . (మరియు) లోతైన నిరాశ మరియు ఆ మొదటి నెలల ఒంటరితనము యొక్క నిరాశ నుండి బయటకు వచ్చుటకు నాకు సహాయపడ్డారు.'

"ఒక దర్శిచు బోధకురాలినుండి నిజమైన దాతృత్వము యొక్క గ్రహీతగా ఆమె ఉన్నప్పుడు తన భావనల సారంశమును మరొక స్త్రీ చెప్పింది: "నేను ఆమె దర్శించుటకు నివేదికల పుస్తకాల సంఖ్యను మించిన దానినని నేనెరుగుదును. ఆమె నాగురించి శ్రద్ధ తీసుకొన్నదని నాకు తెలుసు.'"[2]

ఈ సహోదరిల వలె, ప్రపంచమంతటా అనేకమంది కడవరి దిన పరిశుద్ధులు పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క అధ్యక్షులు, అధ్యక్షులు బాయిడ్ కె. పాకర్ చేత ఈ వ్యాఖ్యానము యొక్క సత్యమును ధృవీకరించగలరు: "(ఒక

కుటుంబము) ఎక్కడికి వెళ్ళినప్పటికిని, ఒక సంఘ కుటుంబము వారి కొరకు వేచియుండనని తెలుసుకొనుట ఎంత ఓదార్పునిచ్చును. వారు వచ్చిన రోజునుండి, అతడు యాజకత్వము యొక్క కోరమునకు చెందును మరియు ఆమె ఉపశమన సమాజమునకు చెందును."[3]

**వివరణలు**

1. Thomas S. Monson, "Charity Never Faileth," *Liahona,* Nov. 2010, 124.
2. *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 119–120.
3. *Daughters in My Kingdom*, 87.

## *దీనిని ఆలోచించుము*

క్రీస్తు ప్రేమ మరియు దాతృత్వము యొక్క పరిపూర్ణమైన మాదిరిగా ఏవిధంగా ఉన్నాడు?

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, October 2015* యొక్క అనువాదము. 12590 421